# ఆగమాగం ఓటేస్తే రైతు బతుకు ఆగమే!





## కాంగ్రెస్‌కు ఓటేస్తే ఎన్కటి రోజులత్తయి..

కేసముద్రం, నవంబర్ 19: కాంగ్రెస్ నాయకుల మోసపు మాటలు నమ్మి ఓటేత్తె మళ్ల ఎన్కటి రోజులు వత్తయి. కాంగ్రె స్ అధికారంలో ఉన్నప్పుడు రాత్రి పూట కరెంటు ఇవ్వడంతో చానా అవస్థపడ్డం. వానలు లేక, కాల్వ ల్లో నీళ్లు రాక పంటలు ఎండినయి. పెట్టుబడి రాక అప్పుల పాలైనం. ఎన్నో పార్టీలు వచ్చినయ్.. పోయినయ్. కానీ ఎవరూ ఏం చేయలె. సీఎం కేసీఆర్ సార్ వచ్చినంకనే 24 గంటలు కరెంట్, పుష్కలంగా సాగు నీళ్లు ఇవ్వడంతో పంటలు మంచిగా పండుతున్నయి. 24 గంటలు కరెంటు ఉండడంతో మాకు వీలున్నప్పుడల్లా పంటలకు నీళ్లు పెడుతానం. ఇప్పుడు కాంగ్రెసోళ్లు 3 గంటల కరెంట్.. 10 హెచ్‌పీ మోటర్లు పెడితే భూమిలో నీళ్లు ఉంటయా.. అసలు వాళ్లకు తెలివి ఉన్నదా.. బావులు, బోర్లలో నీళ్లు ఎమ్మటెమ్మటే అయిపోతయి. ఇచ్చిన 3 గంటల సమయంలో రైతులందరు ఒకేసారి మోటర్లు ఆన్ చేస్తే లోడ్ పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయి. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటే అదనంగా లక్ష ఖర్చయితది తప్ప.. పైసా లాభం ఉండదు. కాంగ్రెసోళ్ల మాటలు నమ్మితే నిండా మునుగుతం.

*– రాజుల గుట్టయ్య , కల్వాల రైతు*



## ధరణితోనే భూములు భద్రం



బయ్యారం, నవంబర్ 20 : బీఆర్‌ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణితో వ్యవసాయ భూములు భద్రంగా ఉన్నయి. గతంలో కేవలం మాన్యువల్‌గా మాత్రమే రికార్డులు ఉండడంతో తారుమారయ్యే అవకాశం ఉండేది. యజమానికి తెల్వకుండానే భూమి ఇంకొకరి పేరు మీదికి మార్చేది. దళారుల వ్యవస్థతో అంతా అస్తవ్యస్తంగా ఉండేది. భూమిని నమ్ముకున్న రైతు ఇబ్బందిపడేవాడు. సీఎం కేసీఆర్ ఎంతో ఆలోచన చేసి తెచ్చిన ధరణితో రైతుల భూములు భద్రంగా ఉన్నయి. రైతు ప్రమేయం లేకుండా మరొకరి పేరు మీదికి భూమి మార్చే వీలు లేదు. స్వయంగా రైతు వెళ్లి థంబ్ వేస్తేనే భూమి మరొకరి పేరు మీది రిజిస్ట్రేషన్ అయితది. ధరణితో రైతులు దర్జాగా ఉంటున్నరు. కాంగ్రెస్ పార్టీ ధరణిని రద్దు చేస్తామని చెప్పడం సరైంది కాదు.

*– సూరం రవీందర్‌రెడ్డి (రైతుబంధు గ్రామ కో ఆర్డినేటర్, బయ్యారం )*

## కాంగ్రెస్ వ్యవసాయాన్ని పట్టించుకోలేదు



నర్సింహులపేట, నవంబర్ 20 : కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు వ్యవసాయాన్ని పట్టించుకోలేదు. ఇప్పుడు ఎన్నికల్లో లబ్ధిపొందడానికే రైతులను మభ్యపెడుతున్నారు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఓటు బ్యాంకుగా వాడుకున్నారే తప్ప వ్యవసాయ రంగం బాగుపడడానికి ఏ ఒక్క పథకం అమలు చేయాలె. విత్తనాలు, ఎరువులు మొదలుకొని పంటలు అమ్మకానికి కూడా రైతులు అరిగోస పడ్డరు. పదేళ్లుగా రైతుల మేలు  కోరే ప్రభుత్వం ఉన్నది. సీఎం కేసీఆర్ కారణంగానే రైతులు సంతోషంగా బతుకుతున్నారు. 24 గంటల కరెంట్‌తో 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ వాడుకుంటూ పంటలు పండించుకుంటున్నరు. ఇప్పుడు కాంగ్రెస్ నాయకులు రైతులకు మూడు గంటల కరెంట్ చాలు అంటున్నారు. 10 హెచ్‌పీ మోటర్లు వాడి పంటలకు నీళ్లు పెట్టమంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు వాడితే ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ పడి కాలిపోతాయి. బావులు, బోర్లలో చుక్క నీళ్లు ఉండవు. వ్యవసాయం మీద అవగాహన లేకనే వాళ్లు ఇలా మాట్లాడుతున్నరు.

*– కొమ్మల సోమిరెడ్డి, రైతు, నర్సింహులపేట*

## 3 గంటల కరెంట్‌తో ఒక్క మడి కూడా తడవదు



నెల్లికుదురు, నవంబర్ 20 : కాంగ్రెస్ ఇస్తామంటున్న మూడు గంటల కరెంట్‌తో ఒక్క మడి కూడా తడవదు. గతంలో వాళ్లు ఉన్నప్పుడు కరెంటు ఎప్పుడు కరెంట్ వస్తదో.. ఎప్పుడు పోతదో తెల్వకపోయేది. రాత్రిపూట గజగజ వణుక్కుంటూ బావుల కాడి వెళ్లేది. పొలాల వద్ద పడుకొని విషపురుగుల కాటు ఎంతోమంది చనిపోయిండ్లు. లో వోల్టేజీ కరెంటుతో మోటర్లు కాలిపోయి, వాటిని బాగు చేయించడానికి బోలెడు డబ్బులు ఖర్చయ్యేది. సీఎం కేసీఆర్ సారు వచ్చినంక 24 గంటల కరెంటు ఇస్తున్నడు. ఎప్పుడంటే అప్పుడు పొలాలకు నీళ్లు పెట్టుకుంటున్నం. సంతోషంగా సాగు చేసుకుంటానం. కాంగ్రెసోళ్లు 3 గంటల కరెంట్ అన్నప్పటి నుంచి భయమేస్తున్నది. 3 గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్ మాకొద్దు.

*– ఉప్పలయ్య, రైతు, రావిరాల*

## ఓట్ల కోసం డ్రామాలాడుతున్నరు..



డోర్నకల్, నవంబర్20 : కాంగ్రెసోళ్లు ఓట్ల కోసం డ్రామాలాడుతున్నరు. పూటకో మాట అంటున్నరు. 10 హెచ్‌పీ మోటార్లు వాడితే తట్టుకునే ట్రాన్స్‌ఫార్మర్లు రేవంత్‌రెడ్డి కొనిస్తాడా ? ఆయనకు వ్యవసాయంపై అవగాహన ఉండే మాట్లాడుతున్నడా.. లేక నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నడో అర్థం కావడం లేదు.  కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు చిన్నమోటర్లకే కరెంటు సరిపోక కాలిపోయేవి. వచ్చిన కరెంటు కూడా ఎప్పుడు వత్తదో.. ఎప్పుడు పోతదో తెల్వకపోయేది. రైతులు 10హెచ్‌పీ మోటర్లు కొనాలంటే లక్షకు పైగా ఖర్చయితది. వ్యవసాయనికి 3 గంటలు కరెంట్ ఎటూ సరిపోదు. ఒక పొలం మడి కూడా తడవదు. రైతులెవరూ కాంగ్రెస్ నాయకుల మాట లు నమ్మే పరిస్థితులో లేరు. తెలంగాణ మూడోసారి బీఆర్‌ఎస్ ప్రభుత్వమే వస్తుంది.

*– గూడూరు వెంకటేశ్వర్, మోటరు మెకానిక్, గొల్లచర్ల*

## వాళ్లకు ఎవుసంపై అవగాహన లేదు..



కేసముద్రం, నవంబర్ 20 : కాంగ్రెసోళ్లకు ఎవుసంపై అవగాహన లేదు. 47 ఏండ్లు అధికారంలో ఉన్నా రైతులకు పంట పెట్టుబడి సహాయం ఇయ్యాలనే ఆలోచన రాలేదు. అసలు 3 గంటల కరెంట్‌తో ఎకరం భూమి ఎలా పారుతుందో వాళ్లే చూపించాలి. 10 హెచ్‌పీ మోటర్లను అందరూ ఒకే సారి ఆన్‌చేస్తే లోడు పెరిగి ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతాయనే కనీస జ్ఞానం కూడా లేదు. సీఎం కేసీఆర్ రైతు కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కాబట్టి రైతుల ఇబ్బందులు తెలుసు. అధికారంలోకి వచ్చిన వెంటనే గ్రామాల్లో నూతన ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్లను ఏర్పాటు చేసి లో ఓల్టేజీ సమస్యను తీర్చిండు. ఎవుసానికి 24 గంటలు కరెంట్ ఇస్తుండు. పెట్టుబడి సాయం, సాగు నీరు, 24 గంటల కరెంటు ఇవ్వడంతో సంతోషంగా వ్యవసాయం చేస్తున్నం. 3 హెచ్‌పీ, 5 హెచ్‌పీ మోటర్లతో వీలు కలిగినప్పుడు పంటలకు నీరు పెడుతున్నం. కాంగ్రెస్ 3 గంటల కరెంట్ ఇస్తే పంటలు పండించలేం. 10 హెచ్‌పీ మోటర్లనేది భవిష్యత్‌లోనూ సాధ్యం కాదు.

*– పోతకం సుధాకర్, కేసముద్రం*

## పైరవీదందా మళ్లీ మొదలైతది..



నర్సింహులపేట : ఇదివరకు రెవెన్యూ రికార్డుల్లో పట్టాదారుపై ఉన్నా అధికారులు, సిబ్బంది మాత్రం పైసలు ఇచ్చిన వారి పేరున అనుభవదారుల పేరుతో పహనీ ఇచ్చేవారు. మా తాత పేరున ఉన్న భూమి మాకు తెలువకుండానే వేరు వాళ్ల పేరున వచ్చింది. ధరణి వచ్చిన తర్వాత సాదాబైనామలతో అధికారులు భూముల నంబర్లు సరిచేసి మా కుటుంబ సభ్యులు, మా బాబాయిల పేరున అందరికీ సమానం పట్టా చేసి పుస్తకాలు ఇచ్చారు. అందరికీ ఒకే రకంగా భూమి ఉండడం వల్ల రైతుబంధు వస్తాంది. ఎలాంటి గొడవలు లేకుండా ఉన్నం. గీ కాంగ్రెసోళ్లు మళ్ల పట్వారీ, పహానీ వ్యవస్థ తెస్తే రైతులకు గోస మొదలైనట్టే.

*– సలుగు మల్లయ్య, కొమ్ములవంచ, నర్సింహులపేట*

## కాంగ్రెస్‌ను నమ్మితే మన చేతులు మనం నరుక్కున్నట్టే..

కురవి, నవంబర్ 20 : కాంగ్రెస్‌కు ఓటెయ్యాలనే ఆలోచనస్తే మన చేయి మనం నరుక్కునట్టే. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు కరెంట్ సరిగ్గా రాక రాత్రిపూట మోటర్ల కాడ పండుకుని ఇబ్బందులుపడ్డం. వస్తే పొద్దున.. లేకపోతే రాత్రి పూట.. అది కూడా మూడు గంట ల కరెంటే. లో వోల్టేజీతో మోటర్లు కాలిపోయేవి. కనీసం ఏడాదిలో రెండు మూడుసార్లు మోటర్లు కాలిపోయేవి. వాటిని పట్టుకొని బయ్యారం లేకపోతే మహబూబాబాద్ వెళితే రెండు రోజులు పనిమునిగేది. 3 హెచ్‌పీ మోటర్‌కు యా డాదికి రూ.1100 నుంచి రూ.1500వరకు బిల్లు వచ్చేది. కరెంట్ బిల్లులు కట్టకపోతే మోటర్ల స్టాటర్లు పీక్కపోయేటోళ్లు. తెలంగాణ ప్రభుత్వంలో రైతులు సుభిక్షంగా ఉన్నారు. 24 గంటల ఉచిత కరెంట్‌తో పగటి పూటనే పొలానికి నీళ్లు పారించుకుంటున్నా. రైతు బాగుపడాలంటే కేసీఆర్ ప్రభుత్వమే రావాలి.

*– మాలోత్ గోబ్రియా (స్టేషన్‌గుండ్రాతి మడుగు, రైతు)*

## కాంగ్రెసోళ్లు సోయి లేకుండా మాట్లాడుతున్నరు..

బయ్యారం, నవంబర్ 20 : కాంగ్రెసోళ్లు చెబుతున్న ట్టు10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలంటే లక్షల్లో ఖర్చయితది. వాళ్లకు సోయిలో ఉండి చెబుతున్నరో.. లేక చెబుతున్నరో అర్థం కావడంలేదు. కాంగ్రెస్ ఇచ్చే 3 గంటల కరెంటలో రైతులందరూ ఒకేసారి 10 హెచ్‌పీ మోటర్లు ఆన్‌చేస్తే ఇంకా ఏమైనా ఉంటదా..?, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిబూడిదైతయి. భూమిల నీళ్లు మొత్తం ఒకేసారి ఒడుత్తయి. 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవడం ఖర్చుతో కూడుకున్న పని. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 24 గంటల కరెంటుతో పంటలకు సరిపడా నీరు, రైతుబంధు వంటి పథకాలతో ఎవుసం సక్కగ చేసుకుంటున్నం.

*– వాంకుడోత్ రామోజీ (రైతు, జగ్గుతండా)*

